మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 18 ఏప్రిల్ 2025

పేజీలు 8

# భూ భారతి పోర్టల్
# దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తుంది

**- రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్ కార్పొరేషన్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దేశంలో భూభారతి చట్టం రోల్డ్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రతి రైతుకు భరోసా, భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు నిద్ర పోకుండా మేధావులతో కలిసి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. భూభారతి చట్టం పై అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సు కు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టానికి, భుభారతి చట్టానికి ఎంతో తేడా ఉందని, భూభారతి చట్టం రైతు భూ సమస్యకు పరిష్కారం చూపుతుందన్నారు. తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని ప్రతి పక్ష శాసన సభ్యులే అసెంబ్లీలో తనను అడిగారని, కానీ ప్రతి పక్ష నేత శాసన సభలో భూభారతి చట్టానికి ఆమోదం తెలపకుండా అడ్డుపడ్డారని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూభారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. రైతుకు,భూమికి మధ్య ఉన్న బంధాన్ని ఈ చట్టం ధృడం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం ధరణితో వేలాది ఎకరాలను కొల్లకొడితే, భూ భారతి ద్వారా అర్హులైన పేదలకు భూములు పంచాలనే ఆలోచన తమ ప్రజా ప్రభుత్వానిది అన్నారు. అసైన్డ్ భూములకు కూడా హక్కులు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ వీఆర్వో వ్యవస్థను కుప్ప కూల్చిందని, కానీ ఈ ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవిన్యూ అధికారిని నియమించి, అర్హులైన వారిని మళ్లీ తీసుకువచ్చి గ్రామాల్లో ఇలాంటి భూ సమస్య ఉన్నా అక్కడే పరిష్కారం చూపిస్తామన్నారు. కోర్టులో లేని ప్రతి భూ సమస్యను పరిష్కరించడమే భూభారతి ముఖ్య ఉద్దేశమన్నారు. ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు. మొదటి విడత 6 వేల మంది లైసెన్స్ డ్ సర్వేయర్లను ఏర్పాటుచేసి వారికి శిక్షణ ఇచ్చి మ్యాప్ పై సర్వేయర్ సంతకంతో కంప్యూటర్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో, మనస్సాక్షిగా పేదవారికి మేలు చేయాలని అద్భుతమైన ఈ చట్టాన్ని చేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే కలెక్టర్లను పిలిచి భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారన్నారు. మొదటగా 4 మండలాలను పైలెట్ గా తీసుకున్నామని, మే 1 నుంచి రాష్ట్రంలోని అన్ని మండలాలకు జిల్లా కలెక్టర్లు వెళ్లి ఈ చట్టం గురించి ప్రజలు, రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. అయితే జూన్ 2 లోపు ఎంపిక చేసిన మొదటి నాలుగు పైలెట్ గ్రామాల సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలం, ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇదే పద్ధతిలో అధికారులే రైతుల వద్దకు వస్తారన్నారు. భవిషత్తు లో ఇబ్బందులు రాకుండా ప్రతి రైతుకు పూర్తి భద్రత కల్పిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. తాము అమలు చేస్తున్న కొత్త భూభారతి చట్టాన్ని ప్రతిపక్షం లో ఉన్న వాళ్లు కూడా వినియోగించుకోవచ్చని మంత్రి సూచించారు. తమ భూ సమస్యల గురించి తనతో చెప్పిన ప్రతి పక్ష ఎమ్మెల్యేలు, చెప్పని వారు కూడా కొత్త చట్టం వినియోగించుకుని సమస్యలు పరిష్కరించుకోవచ్చని సలహా ఇచ్చారు. ధరణితో ప్రజలకు ఎంతో ఘోష పెట్టారో భూ భారతి అమలు లోకి వచ్చిన తర్వాత తెలుస్తుందన్నారు. ప్రభుత్వం ఏదైనా మంచి పని చేస్తే మంచి చేసిందని చెప్పకపోయినా పర్వాలేదు కానీ.. మంచిని చెడుగా చెప్పి ప్రచారం చేస్తే మాత్రం ప్రతిపక్షానికి వచ్చే ఎన్నికలలో రెండు అంకెల సీట్లు కూడా రావని, పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాల మాదిరిగా శాసన సభ ఎన్నికలలో రిపీట్ అవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి శ్రీకారం ఉర్ చుడుతూ ధరణి స్థానంలో సరళమైన భూ భారతి పోర్టల్ ను ఈ నెల 14 న ప్రారంభించిందని, అందులో భాగంగా నారాయణ పేట

మిగతా 2లో

# సీడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లపై
# ఆకస్మిక తనిఖీలు



**మహబూబ్‌నగర్ క్రైమ్ మేజర్‌న్యూస్:** నకిలీ విత్తనాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పీ డి జానకి ఆదేశాల మేరకు దేవరకద్ర అసిస్టెంట్ డైరెక్టర్ యశ్వంత్ రావు, మహబూబ్ నగర్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ రత్నం, స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి మురళీధర్ లతో కలిసి పరిధిలోని సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ తో కూడిన ప్రత్యేక బృందం గురువారం భూత్పూర్ మండల పరిధిలోని యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మా అగ్రి బయోటెక్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, పోతులమడుగు, సికోసప్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ భూత్పూర్ సుదివ్య సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ భూత్పూర్, ఆద్యా సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ భూత్పూర్, సాయి తేజ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ పోతులమడుగు, ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ యశ్వంత్‌రావు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో ఎలాంటి అలసత్వం చోటు చేసుకోరాదు అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా సీడ్ ప్రాసెసింగ్ జరిగితే కఠిన చర్యలు తీసుకుంటాంఅని పేర్కొన్నారు. విత్తన శు ద్ధి, ప్యాకింగ్, ప్యాకెట్లపై ముద్రించిన వివరాలను పూర్తిగా పరిశీలించారుగోదాముల నిర్వహణ వంటి అంశాల్లో పూర్తి సమీక్ష జరిపామని తెలిపారు

# ఆటలతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట

**- 10 ఎకరాలలో ఇండోర్ అవుట్ డోర్ స్టేడియం ఏర్పాటుకు కృషి**
**- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి**



**బిజినపల్లి మేజర్ న్యూస్:** యువత నిత్యం ఆటల పోటీల్లో క్రమం తప్పకుండా భాగస్వామ్యులు కావడం ద్వారా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని పాలెంలో వారం రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్లకు గురువారం మొదటి, ద్వితీయ బహుమతులు, నగదు ప్రోత్సహాకాలను అందజేసి మాట్లాడారు. యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా గంజాయి, డ్రగ్స్, తాగుడు వంటి వ్యసనాలకు లోనవ్వకుండా క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ నియోజక వర్గ పరిధిలో 10 ఎకరాల స్థలంలో ఇండోర్, అవుట్డోర్ స్టేడియాలను నిర్మించి, అన్ని రకాల వసతులను కల్పించి క్రీడలకు పెద్దపీట వేసేందుకు రూ.15 కోట్ల నిధులు విడుదల

మిగతా 2లో

# ఆధార్ కార్డు మాదిరిగానే ప్రతిఒక్కరికి భూధార్ కార్డు

**- రైతుల అవగాహన సదస్సులో ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** ధరణి పోర్టల్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గత అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ ను ఎత్తివేస్తామని ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు - 2025 చట్టం గురించి, అందులోని ముఖ్యాంశాల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భూభారతి చట్టంలోని ముఖ్యంశాలను రైతులకు వివరించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని



రైతులు, మేధావులు, నాయకులు సహా అందరి సలహాలు, సూచనలతోనే ప్రభుత్వం భూ భారతి చట్టం - 2025 ను రూపొందించి అమలులోకి తెచ్చిందని చెప్పారు. గతంలో అమల్లో ఉన్న ధరణి కారణంగా రైతులకు అనేక సమస్యలు ఎదురయ్యాయని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టంతో అన్ని వివాదాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చారని చెప్పారు. చట్టంలో ఉన్న నియమాలను అమలు చేయడంలో రెవెన్యూ అధికారులది కీలక పాత్ర అని, కాబట్టి వారు ఈ చట్టాన్ని అమలు చేయడంలో వారికి ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు

మిగతా 2లో

## దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలోని మద్దూరు మండలాన్ని పైలెట్ మండలము గా ఎంపిక చేసిందని తెలిపారు. భూ పరిపాలనలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పోర్టల్ ను జిల్లా అధికార యంత్రాంగం, ఉద్యోగుల సహకారంతో విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తామని చెప్పారు. సమస్యల తక్షణ పరిష్కారంలో భాగంగా తీసుకొచ్చిన ఈ సంస్కరణలు అమలు చేసేందుకు నారాయణపేట జిల్లాకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీ, రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా ప్రజల తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యే లు డాక్టర్ వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి, భూభారతి ప్రత్యేక అధికారి యాదగిరి, ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవిన్యూ శాఖ, జ్యోతి బుద్ధ ప్రకాష్ ఐ ఏ ఎస్, ప్రిన్సిపాల్ సెక్రటరీ రెవిన్యూ శాఖ,సీసీ ఎల్ ఏ సెక్రెటరీ మంద మకరంద్ %ఙూ%,జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్,జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, న్యాయవాది భూమి సునీల్, ఆర్డీఓ రామచందర్ నాయక్, డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి,మద్దూరు సింగిల్ విండో చైర్మన్ నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటలతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. తొందరలోనే స్టేడియం నిర్మాణం చేపట్టి యువతకు అందిస్తానని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానం భావించి క్రీడాస్ఫూర్తితో మెలగాలని కోరారు పోటీల్లో బెస్ట్ బ్యాటర్ గా అమ్మన్, బెస్ట్ బౌలర్ గా అంజి, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ దేవేందర్, ఎమర్జింగ్ ప్లేయర్ గా కార్తీక్, బెస్ట్ వాలేబుల్ ప్లేయర్ గా రాజులకు ప్రత్యేక ట్రోఫీలను పలువురు కాంగ్రెస్ నాయకులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, వెంకటస్వామి, బంగారి పర్వతాలు, గోవిందు రామకృష్ణ రామచందర్ నాయక్, వాల్యానాయక్, చికొంద్ర రాములు, పరుశ రాములు, మస్కూరి బంగారయ్య, శ్రీకాంత్, సంజీవ, లేట్ల బాలస్వామి, క్రీడకారులు యాదగిరి, కురుమయ్య, అభిలాష్, అజయ్, నరేష్ తదితరులు ఉన్నారు.

## కొండారెడ్డిపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఈనెల 19 నుండి 26వ తేదీ వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ మెంబర్ కెవిఎన్ రెడ్డి తెలిపారు. గ్రామపంచాయతీ ఆవరణలో ప్రతినిత్యం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. శంకర నేత్రాలయ %ఎవంబ% హైదరాబాద్ వారి నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యశిబిరానికి విచ్చేసిన వారికి భోజన సదుపాయం ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి పి. కృష్ణారెడ్డి వేమారెడ్డి బి.కృష్ణారెడ్డి ముత్యాల రెడ్డి వెంకటయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మిని స్టేడియంలో వేసవి క్రీడా శిబిరాలు : డివైఎస్ ఓ వెంకటేష్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నారాయణపేట మిని స్టేడియంలో మే 1 నుండి 31 వరకు వేసవి క్రీడా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డివైఎస్ ఓ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.. వేసవిలో ఉచిత శిక్షణ ఇస్తూ జిల్లా యువతను క్రీడాకారులను జాతీయస్థాయిలో సీనియర్ క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. క్రీడా శిబిరాలలో వివిధ క్రీడాంశాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు సీనియర్ క్రీడాకారులైతే వారి స్పోర్ట్స్ సర్టిఫికెట్‌తో ఈనెల 22లోగా జిల్లా క్రీడా శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వారి అర్హతను బట్టి కోచులుగా ఎంపిక చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో వేసవి కరుణా శిధిరాలు నిర్వహిస్తారని దాదాపు పది శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉదయం సాయంత్రం వేళల్లో శిక్షణ ఇస్తారని కబడ్డీ వాలీబాల్ ఫుట్బాల్ అథ్లెటిక్స్ కోకో నెట్ బాల్ తదితర అంశాలలో కోచుల ప్రవేశ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు

# బ్యాంకు గ్యారంటీ ఇచ్చిన మిల్లర్‌లకే యాసంగి వరి ధాన్యం కేటాయించాలి

### - అదనపు కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ ముఖ్య కార్యదర్శి డి ఎస్ చౌహాన్




**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** మిల్లర్లు ఎఫ్ .సి.ఐ కి ఇవ్వాల్సిన ధాన్యం క్లియర్ చేసి బ్యాంక్ గ్యారంటీ ఇచ్చే మిల్లర్లకే యాసంగి వరి ధాన్యం కేటాయించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్ స్పష్టం చేశారు. యాసంగి వరి ధాన్యం కొనుగోలు, సి.యం.ఆర్. అప్పగింత పై గురువారం అదనపు కలెక్టర్లు రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. మిల్లర్లు ఎఫ్ .సి.ఐ కి ఇవ్వాల్సిన సి.యం.ఆర్ ధాన్యం అప్పగింత పైప్రత్యేక దృష్టి సారించాలని త్వరితగతిన అప్పగింత పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలలో నిర్దేశించుకున్న మేరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు తగిన శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు. డిఫాల్ట్ మిల్లర్లు, బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించేది లేదని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 481 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని ఇందులో 379 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 95 కొనుగోలు కేంద్రాల ద్వారా 2500 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 800 మెట్రిక్ టన్నుల ధాన్యం గోదాముల్లో నిల్వ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 178 మిల్లులు ఉండగా చాలా వరకు డిఫాల్ట్ అయి కేసులు నమోదు చేసి ఉన్నాయని తెలిపారు. యాసంగి ధాన్యం కేటాయించేందుకు ప్రస్తుతం 11 మిల్లులతో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఇంకా బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వలేదని తెలిపారు. డిఫాల్ట్ మిల్లర్లకు సైతం ఎఫ్ .సి.ఐ కి ఇవ్వాల్సిన పాత బకాయిలు క్లియర్ చేసి బ్యాంక్ గ్యారంటీ ఇస్తే ధాన్యం కేటాయిస్తామని మిల్లర్లకు మరో అవకాశం కల్పించినట్లు తెలియజేశారు. ఏప్రిల్ నెల చివరి నుంచి జిల్లాలో వరి కోతలు అధికమవుతాయి తెలియజేశారు. సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డీఆర్డిఒ పి.డి ఉమాదేవి, జిల్లా కోఆపరేటివ్ అధికారి బి.రాణి, సివిల్ సప్లై డి.యం. జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

### - బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** ఐపీఎల్ – 6 క్రికెట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు. గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో శ్రీశ్రీశ్రీ దిగంబర స్వామీ జాతర సందర్భంగా నిర్వహించి ఐపీఎల్ – 6 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై,గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ దిగంబర స్వామీ జాతర జాతర సందర్భంగా ప్రతి ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా క్రికెట్ పోటీలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి క్రీడా పోటీలకు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అని తెలిపారు . ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా వైద్య శాఖాధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హాజరు ,రిజిస్టర్ పరిసిలించడం జరిగింది. అలాగే జాతీయఆరోగ్య కార్యక్రమాలు గ్రామస్థాయిలో పక్కాగా అమలు చేయాలనీ మరియు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించడం జరిగింది.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, అలాగే ఆరోగ్య కేంద్రం లో కాన్పుల సంఖ్య పెంచాలని 30సంవత్సరాలు పై బడిన వారికీ అందరికి మధుమేహామ్,రక్త పోటు పరీక్షలు జరిపి మందులు ఇవ్వాలని చెప్పడం జరిగింది. అలాగే వడ దెబ్బ గురించి గ్రామాలలో అవగాహన కల్పించి అవసరం అయిన వారికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ ఇవ్వాలని చెప్పడం జరిగింది. ప్రాథమిక కేంద్రం లో అన్ని గదులు చూడటం, మందుల గది లో అవసరమైనా మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించడం జరిగింది.ఇట్టి తనిఖీ లో డాక్టర్ సుదేష్ణ వైద్య అధికారిణి, నారాయణ సామాజిక ఆరోగ్య అధికారి, జానకి పి హెచ్ ఎన్ వెంకట్ రాంరెడ్డి ఫార్మసిస్ట్, బిక్షపతి డిపిఎంఓ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## ఆధార్ కార్డు మాదిరిగానే ప్రతిఒక్కరికి భూధార్ కార్డు

(మొదటిపేజీ తరువాయి)

ఏ విధంగా ఉంటుందో, అదేవిధంగా ఈ భూభారతి చట్టం ద్వారా ప్రతి ఒక్క భూమికి భుదార్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇవే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడానికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందిస్తుందని చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు సైతం కట్టించేందుకు వేగంగా అడుగులు ముందుకు వేస్తుందని అన్నారు. రాజీవ్ యువ వికాసంతో యువతకు స్వయం ఉపాధి బాటలు వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంతేకాకుండా, మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయించడం, మహిళా సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి ఆర్టీసీ లో పెట్టించి మహిళల్ని వాటికి యజమానులను చేస్తుందన్నారు. విద్యార్థుల చదువు కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఉన్న ధరణి స్థానంలో భూభారతి భూమి హక్కుల రికార్డు – 2025 చట్టాన్ని కొత్తగా తీసుకువచ్చిందని తెలిపారు. ఈ చట్టంపై రెవెన్యూ రైతులతో పాటు అందరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ఈ నూతన చట్టం ద్వారా అనేక భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపించనుందని తెలిపారు. చట్టం తో పాటు, రూల్స్ కూడా ఒకేసారి అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా తహసిల్దారు చేసిన మ్యూటేషన్లు, జారీ చేసిన పాస్ పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డిఓకు లేదా కలెక్టర్కు అప్పిలు చేసుకునేలా వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. అదేవిధంగా భూముల సక్సేషన్ విషయంలో 30 రోజుల గడువు పెట్టి వేగంగా పరిష్కారం అయ్యే విధంగా వెసులుబాటు కలగనుందన్నారు. భూ భారతి చట్టం– 2025 ప్రకారం ఒకేరోజు రిజిస్ట్రేషన్ తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్క భూకమతానికి యూనిక్ ఐడి భూదార్ ఇవ్వడం గురించి కూడా తెలియజేశారు.

***సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే..***



పెద్దమందడి మండల కేంద్రంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి స్వప్న అనే దళితకుటుంబానికి చెందిన సన్న బియ్యం లబ్ధిదారుల ఇంటిని సందర్శించి, వారి ఇంట్లోనే ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నాణ్యమైన సన్న బియ్యంను రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలు కూడా నాణ్యమైన ఆహారం తినాలనే ఆలోచనతోనే ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకు వచ్చిందని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసీల్దార్ సరస్వతి, ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార లోపం పై అవగాహన



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రం లో పోషకాహార లోపంపై కిశోర బాలికలకు, గర్భిణీలకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ అలివేలు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాలు కలిగిన ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు, చిరుధాన్యాలు తరచూ తీసుకోవాలని సూచించారు, అదేవిధంగా 18 సంవత్సరాలు నిండకుండా బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో బాలమణి, లావణ్య, జంగయ్య, సుజనమ్మ, అంగన్వాడి సిబ్బంది, చిన్నారుల తల్లులు, గర్భిణీలు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

## దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే సాధ్యం
### - కాంప్లెక్స్ గెజిటెడ్ హెచ్ఎం జ్యోతిరాణి



**లింగాల, మేజర్ న్యూస్:** దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే సాధ్యమని కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయు రాలు జ్యోతి రాణి అన్నారు. గురువారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు జులేఖ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సహజమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎన్నో రకాలైన సదుపాయాలను కల్పిస్తుందని వాటిని ఉపయోగించుకొని విద్యార్థులు ఎదగాలని సూచించారు.బదిలి అయిన ఉపాధ్యాయురాలు జులేఖ మాట్లాడుతూ ఇక్కడ మూడు సంవత్సరాలుగా పనిచేశానని అందరూ తనకు సహకారం అందించి సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గార్లపాటి పాండు, ఉపాధ్యాయులు హరికృష్ణ, రేష్మ బేగం, కల్పన, పంచాయతీ కార్యదర్శి ఎన్. చంద్రయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆర్టీసీ డ్రైవర్ల వేతనాలు పెంచాలి : సిఐటియు



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు తమ జీతాలు పెంచాలని చేస్తున్న సమ్మె గురువారం రెండో రోజుకు చేరుతుంది. ప్రవేట్ ఆర్టీసీ డ్రైవర్లు చేస్తున్న నిరవధిక సమ్మె సమ్మెకు మద్దతుగా సిఐటియు మద్దతు పలికింది ఈ సందర్భంగా మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు శంకర్ నాయక్ మాట్లాడుతూ వెంటనే వేతనాలు చెల్లించాలని చాలీచాలని వేతనాలతో 12 గంటలు పని చేస్తున్న ప్రైవేటు ఆర్టీసీ డ్రైవర్లకు యాజమాన్యం వేతనాలు పెంచకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అచ్చంపేట ఆర్టీసీ డిఎం జోక్యం చేసుకొని చర్చలకు పిలిచి వారి యొక్క సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యము ప్రమాద బీమా ఆర్టీసీ బస్సులలో ఉచిత పాసు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీహరి సుధాకర్ గణేష్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** బల్మూరు మండలం తుమ్మనపేట గ్రామంలో గురువారం అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్ మరియు పిఎసిఎస్ చైర్మన్ నర్సయ్య యాదవ్ లతో కలిసి మండల తాసిల్దార్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బల్మూర్ మండల సీఈవో రాజ వర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచ్ లు సుధాకర్ గౌడ్, తిరుపతిరావు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు నిరంజన్ గౌడ్, కృష్ణ, లాల్ రెడ్డి, వ్యవసాయ అధికారులు నరేష్ మరియు వారి యొక్క టీం, అనిల్ గౌడ్,మండల ప్రజలు, రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ,ఓబీసీ సెల్, ఐ ఎన్ టి యు సి కిసాన్ సెల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది : రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని జయన్న తిరుమలాపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఆపద రానివ్వమని ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటుందని తెలిపారు వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు సన్న రకం వడ్లకు కింటాలుకు 500 రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని వివరించారు ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరి తగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు రైతులకు ఈ యొక్క కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గోపాల్పేట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జిల్లాల ప్రవీణ్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొజ్జన్న యాదవ్ మహిళా సంఘం అధ్యక్షురాలు మన్నెమ్మ లోకేశ్వర్ రెడ్డి బాలేశ్వర్ పర్వతాలు తదితరులున్నారు

# దేశ ప్రధానిని వాడు వీడు అని మాట్లాడితే నాలుక చీరేస్తాం
### - కాంగ్రెస్ పార్టీ అద్దంకి దయాకర్ లాంటి నీచులని పెంచి పోషిస్తుంది
### - రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాదులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రజా ప్రతినిధి హోదాలో ఉండిన అద్దంకి దయాకర్ రాహుల్ గాంధీతో మార్కులు కొట్టేయడానికి మోడీని తిట్టడం అనే ఆయుధాన్ని వాడుకుంటే నీవెక్కడో మట్టిలో కలిసి పోతావు. ప్రపంచం మెచ్చిన నాయకుడు నా భూతో నా భవిష్యతి అన్న విధంగా ఒక యుగ పురుషుడిగా దేశానికి ప్రపంచంలో ఒక విలువని తెచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీ గురించి అడ్డంగా మాట్లాడితే నాలుకను అడ్డంగా చీరేస్తామని పిచ్చి కూతలు మానుకోవాలని రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది గట్టిగా హెచ్చరించారు. ప్రధాని ఖాళీ గోటి దుమ్ముకు కూడా సరిపోని నువ్వ ప్రధానిని కేడి బేడి అని విమర్శించేది? ఈరోజు ప్రపంచంలో ఏ దేశం కి వెళ్లిన ఏ దేశంలో ఉన్న భారతీయునికి 24 క్యారెట్ల బంగారం లాంటి విలువను పెంచింది మన భారత ప్రధాని మోడీ కాదా అని నిన్ను సూటిగా ప్రశ్నిస్తున్న? అన్నారు. కోర్టు కేసులకు లీడర్లు అతీతులా, నేషనల్ ఎరాల్డ్ ఏజేయల్ నిధుల దుర్వినియోగంలో కాంగ్రెస్ అధినేత(సోనియా రాహుల్ )లకు బాగం లేదంటే బాధ ఎందుకు, వారి నిర్దోషిత్వాన్ని కోర్టులో పరిష్కరించుకోవాలి కానీ, గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు ఎగిరేసుకునే విధంగా ఈ డి ఆఫీస్ లో ముందు ధర్నా చేసి నాలుగు లంగ మాటలు ఆడితే దోషం పోతుందా కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వారిని పెంచి పోషిస్తుంది అని అన్నారు. కోర్టుల మీద సుప్రీంకోర్టు మీద కాంగ్రెస్ నాయకులకు నమ్మకం లేదా? ఈ దేశ రాజ్యాంగంపై మీరు ఇస్తున్న విలువ ఇదా? అని ప్రశ్నించారు. అద్దంకి దయాకర్ కాస్త ఆగి ఆలోచించి మాట్లాడు ముందు భవిష్యత్తులో ఈ పద్ధతి నీకే మంచి కాదు నీ భవితకు అసలే మంచిది కాదు.కాంగ్రెస్ నాయకులు పద్ధతి మార్చుకొని దొంగ నాయకులను మార్చుకొని విదేశీ మూలాలున్న కాంగ్రెస్ నాయకులను పార్టీ నుండి బహిష్కరించి స్వచ్ఛమైన భారతీయ నాయకత్వాన్ని అంగీకరించుకుంటే మీ పార్టీకి ముందు ముందు భవిష్యత్తు ఉంటుంది. సనాతన సంస్కృతికి వారసులుగా దానిని నిలబెట్టే స్వచ్ఛమైన భారతీయులుగా ఒక మోడీ ఒక అమిత్ షా ఒక యోగి లు ఉన్నంతవరకు భారతీయ వ్యతిరేకతను భారతీయ పద్ధతులను ద్వేషిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ ఇంకే ఇతర పార్టీ నాయకులకు గాని అఖండ భారతంలో స్థానం ఉండదు అది గమనించు మాటలు మంచిగా రాని? లేదంటే ప్రజాస్వామ్య పద్ధతిలో మీ నిరసన వ్యక్తం చెయ్ అంతేకానీ నోటి దూల తీర్చుకోకురా కాంగ్రెస్ నాయక ఇది నీకు మాత్రమే కాదు నీలాంటి దూల ఉన్నంత ఉన్నవారందరికీ హెచ్చరిక. పద్ధతి మార్చుకో పద్ధతిగా మెలుసుకో! ఆ తర్వాత మీ ఇష్టం, కాలం మాత్రమే మీకు సమాధానం ఇస్తుంది. మిమ్మల్ని చూస్తూ భారతీయ జనతా పార్టీ ఊరికే ఉండే సమస్య లేదు. మీ పద్ధతులకు జవాబు చెబుతుందని సవాల్ చేశారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత



**ధరూర్ మేజర్ న్యూస్ :** ధరూర్ మండలానికి సంబంధించిన ఆయా గ్రామాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత అన్నారు. కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో ధరూర్ మండలాలలోని పలు గ్రామాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు 591800/- రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సరితమ్మ చేతులమీదుగా పంపిణీ చేశారు.ధరూర్ మండలం అల్వాలపాడు రాముడు 1,10,000/- మాణిక్యమ్మ 12,500/- ఖమ్మంపాడు బోయరాముడు 56,100/- నవీన్ కుమార్ 26,400/- కురువ హన్మంతు 48,000/- జగన్ 25,000/- బోయ మాధవి 39,000/- పరశురాముడు 11000/- చిన్న ఆంజనేయులు 36,900/- రాజు 45,000/-రాధమ్మ 35000/-భద్రన్న 36,600/- మంజుల 26,000/- మేకల నరసింహులు 22,800/- మాల వెంకటేష్ 20,000/- చిన్న తిమ్మప్ప 17,500/- కురవ నర్సింలు 24,000/- చెక్కులను సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ధరూర్, మండలాలలోని గ్రామాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఆర్.శ్రీధర్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, పటేల్ శ్రీనివాసులు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,చింతరేవుల సురేష్,సద్దనోముపల్లి గోపాల్, పాతపాలెం ఆనంద్ గౌడ్,అంగడి ఆంజనేయులు, పోస్ట్ వెంకట్రాములు,మాజీ సర్పంచ్ పార్వతమ్మ,డిటిడిసి నర్సింహులు, టిఎన్ఆర్ జగదీష్, గోపాల్, గుడ్డెందొడ్డి నర్సింహులు,ఎల్కూర్ నర్సింహులు, తిమ్మప్ప,భగవంతు, అయ్యప్ప,గార్లపాడు మల్లేష్,సిక్కిల మల్దకల్, ఆంజనేయులు,లక్ష్మణ,జంగిలప్ప, రంగస్వామి గౌడ్,కపట్రాల వెంకట్రాములు తదితరులు ఉన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలి
### - రైతులను నట్టేట ముంచిన నూజివీడు సీడ్స్ - బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**మదనాపురం మేజర్ న్యూస్ :** నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మదనాపూర్ మండలం గోపన్ పేట గ్రామంలో నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో మాట్లాడి, ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ యాజమాన్యం ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా రైతులను నమ్మించి నకిలీ సీడ్స్ వ్యాపారం చేస్తుందన్నారు. అలంపూర్ నియోజకవర్గం, మారు మునగాల గ్రామానికి చెందిన లక్ష్మీకాంత రెడ్డి అనే ఏజెంట్ ఎకరానికి 40 బస్తాల దిగుబడి వస్తుందని నమ్మబలికి రైతులకు నకిలీ సీడ్స్ ఇచ్చారని, తీరా పంట చూస్తే ఎకరానికి 10 నుంచి 20 బస్తాలకు మించడం లేదన్నారు.. ఆరుగాలం కష్టపడి తిండితినక, నిద్రలేక వ్యవసాయం చేస్తున్న రైతులకు నకిలీ విత్తనాలు పంపిణీ చేసి రైతులను తీవ్ర అప్పులపాలు చేసిన నూజివీడు కంపెనీపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు, ఎస్పీ కి విజ్ఞప్తి చేశారు. మాకు విత్తనాలు విక్రయించిన ఏజెంట్ ఫోన్ ఎత్తడం లేదని, ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, తమకు ఎలాగైనా న్యాయం జరిగేలా చూడాలని స్థానిక రైతులు రాచాలతో మొరపెట్టుకున్నారు. వెంటనే ఏజెంటుకు ఫోన్ చేస్తే ఎత్తకపోవడంతో హెడ్ ఆఫీస్ కు ఫోన్ చేయగా అతడు నిర్లక్ష్య సమాధానం ఇవ్వడంతో అతడిపై రాచాల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సాగుకు సరిపడా విత్తనాలు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, రైతులు కొండన్న, ఆంజనేయులు, వెంకటేష్, విష్ణు గౌడ్, మహమూద, వెంకటన్న, దాసరి కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## బీసీ చైతన్య సభ కరపత్రం విడుదల : బీసీ సంఘం నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నేడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగబోయే బీసీ చైతన్యసభను విజయవంతం చేయాలనికోరుతూ గురువారం పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, వివిధ కుల సంఘాలు ఆధ్వర్యంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సభకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ప్రొఫెసర్ మురళి మనోహర్ హాజరవుతారని తెలిపారు, ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షులు రాజేం దర్, జాక్ కన్వీనర్ సదానందం గౌడ్, ముఖ్య సలహాదారులు దుర్గాప్రసాద్, రవి గౌడ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణి కంఠ, భవన కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, రామ్ సాగర్, రమేష్ బాబు, బాబి దేవ్, శ్రీధర్, బీమేష్, శ్రీనివాస్, రాజు సగర, రాజు యాదవ్, మాకం రమేష్, కర్నె జంగయ్య, మన్న పాండయ్య, రవి తదితరులు ఉన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన స్పిన్లర్ పైపులను గురువారం మున్సిపాలిటీలోని సంజాపూర్ గ్రామ రైతులకు శ్రీకాంత్ రెడ్డి పంపిణీ చేశారు, ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని రైతన్నల కోసం సబ్సిడీ ద్వారా ప్రభుత్వం పరికరాలు అందిస్తుందన్నారు, రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని, రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు, ఈ కార్యక్రమంలో రైతులు దొడ్ల జంగయ్య, బెల్లె లక్ష్మయ్య, బెల్ల శ్రీను, తాటికొండ ముత్యం, తాటికొండ శ్రీను తదితరులు ఉన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం జీతాలు చెల్లించాలంటూ ఉపాధ్యాయుల ధర్నా




**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట లోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం పాఠశాల ఆవరణలో ధర్నాకు దిగారు. ఉపాధ్యాయులకు మద్దతుగా టి పి టి ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం యాజమాన్యం దిగి వచ్చి సాయంత్రం లోగా జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు చేసే ప్రతి పోరాటానికి టిపిటిఎఫ్ మద్దతు ఉంటుందని, ఎవరికి ఏ సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తామనీ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాత్లావత్ భాస్కర్, ఊషన్న, అజహార్, కురమయ్య, రాజు, నిఖిల్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయుల పోరాట స్ఫూర్తిని మరియు వారకి అండగా నిలిచిన జిల్లా టిపిటిఎఫ్ కమిటీ సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు షబ్బీర్ అలీ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బయ్యా శివరాజ్, అభినందించారు. భవిష్యత్తు లో కూడా సమిష్టిగా , ఐకమత్యంతో ఇదే రీతిలో పోరాడాలనీ, ఎల్లవేళలా రాష్ట్ర కమిటీ మద్దతు ఉంటుందని తెలిపారు.

## పోక్సో కేసులో నిందితునికి శిక్ష : జిల్లా ఎస్పీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పోక్సో కేసులో నేరం నిరూపణ అయినందున గురువారం నారాయణపేట జిల్లా కోర్టు లో పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న మండ్ల బాలరాజుకు నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నిందితుడికి 25 ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 15 వేల జరిమానా విధిస్తూ బాధితురాలికి 5 లక్షల రూపాయల పరిహారం ఇవ్వవలసిందిగా తీర్పు ఇచ్చారని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతం తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగు తుందని తెలిపారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

## - జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి







**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతి చట్టం తో భూ సమస్యలకు పరిష్కారం కానున్నట్లు జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి అన్నారు భూభారతి చట్టం( భూమి హక్కుల రికార్డు చట్టం-2025 ) పై రైతులకు అవగాహన కల్పించేం దుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభ మైన అవగాహన కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మండల కేంద్రం చంద్ర గర్డెన్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు జిల్లా లోజడ్చర్లలో ప్రారంభం కావడం సంతోషక రం అన్నారు. పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని,అర్ చట్టం తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సి.ఎం.రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. గతంలో ధరణి ద్వారా భూ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. తాను,తన తల్లి కొనుగోలు చేసిన భూములకు ధరణి ద్వారా ఎదురుకొన్న ఇబ్బందులను సమావేశంలో ఆయన వివరించారు.ధరణి ద్వారా తప్పుడు ఏ.జి..పి.లతో దొంగ రిజిస్ట్రేషన్ లు జరిగిన ఉదంతాలు తెలిపారు..ధరణి లో ఉన్న లోపాలు సవరించి భూ సమస్యల పరిష్కారం కు ప్రభుత్వం భూ భారతి అర్. ఓ.అర్ చట్టం తీసుకు వచ్చిందని అన్నారు. ప్రతి రోజూ గ్రామాల్లో ప్రజల నుండి వచ్చే సమస్యల్లో 90 శాతం భూ సమస్యలు అని తెలిపారు. పేద రైతులకు భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ అధికారులు చిత్త శుద్ధితో భూ భారతి చట్టం ద్వారా పేద రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ భూ భారతి చట్టం ను ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా అమలులోకి వచ్చిందని అన్నారు భూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు . అందరి అభిప్రాయాలు సేకరించి,చర్చించిన పిదప ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులలో ఎక్కువగా భూ సమస్యలతో వస్తున్నట్లు తెలిపారు. ధరణిలో తప్పొప్పుల సవరణకు రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని,సమస్యలు తీరాలంటే కోర్టులను ఆశ్రయించవలసి వచ్చేదని అన్నారు. సర్వే నెంబర్ లు మిస్ అవడం,తెల్ల కాగితం మీద రాసుకొని కొనుగోలు చేసిన భూములకు ఎటువంటి హక్కులు లేవని,ఇనాం భూములకు ఓ.అర్.సి.,38 ఈ సర్టిఫికెట్ మొదలగు మార్గాల ద్వారా భూమి హక్కులు సంక్రమించిన ప్పుడు ధరణి లో నమోదుకు ఎలాంటి నియమాలు లేవని తెలిపారు అన్ని భూ సమస్యలకు భూ భారతి పరిష్కారం చూపుతుందని అన్నారు ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు లాగా నే ప్రతి భూమికి భూదార్ కార్డ్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు.తహశీల్దార్ దగ్గర పరిష్కారం కాకుంటే అర్.డి. ఓ కు,అర్.డి. ఓ దగ్గర కాకుంటే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు జిల్లా కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కురెండవ అప్పీల్ వెళ్ళ వచ్చని తెలిపారు రిజిస్ట్రేషన్,మ్యూటేశన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. భూ భారతి చట్టం రూపకల్పనలో ప్రముఖ పాత్ర పోషించిన న్యాయ వాది భూమి సునీల్ మాట్లాడుతూ పది కాలాల పాటు నిలిచే చట్టం భూ భారతి అని పేర్కొన్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా భూ సమస్యలు ఉన్నాయని,రాష్ట్రం లో 25 లక్షల మంది రైతులు ఏదో సమస్య ఎదుర్కొంటున్నారని తెలిపారు. భూ భారతి చట్టం లో భూమి రికార్డ్ లో లేకున్నా ,తప్పులు ఉన్నా, సెక్షన్ 4,సబ్ సెక్షన్ 5,6 కింద దరఖాస్తు పెట్టుకొంటే సమస్య పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.జూన్ 2 నుండి ఆగస్టు 17 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించ నున్నట్లు తెలిపారు.రెవెన్యూ అధికారులు గ్రామాలకు వస్తారని తెలిపారు. గ్రామంలో నిర్ణీత రెండు పేజీల దరఖాస్తు పెట్టుకొంటే సమస్య ను పరిష్కరిస్తారని తెలిపారు.3,4 నెలల్లో రిజిస్ట్రేషన్ వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు రానున్నట్లు తెలిపారు .6 వేల మంది లైసెన్స్ సర్వేయర్ లను నియమించి మ్యాప్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసి రాబోవు రోజుల్లో పట్టాదారు పాస్ పుస్తకంలో కూడా మ్యాప్ పొందుపరచడం జరుగుతుందని అన్నారు.దేశంలో ఏ చట్టం లో లేని విధంగా భూ భారతి చట్టం లో నియమాలు ఉన్నవని ఆయన తెలిపారు.30 లక్షల మంది రైతులకు ఈ చట్టం ద్వారా మేలు జరుగుతుందని అన్నారు. సమావేశం లో ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా భూ భారతి చట్టం ను ప్రదర్శించి అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,నియోజకవర్గ ప్రత్యేక అధికారి,జడ్.పి.సి. ఈ . ఓ వెంకట రెడ్డి,ఆర్.డి. ఓ నవీన్,తహశీల్దార్ నర్సింగ రావు,తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 30 నాటికి ఎల్ఆర్ఎస్ గడువు ముగింపు : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఏప్రిల్, 30 నాటికి ఎల్.ఆర్.ఎస్ గడువు ముగుస్తున్నందున కచ్చా లే అవుట్, ప్లాట్ లు రెగ్యులరైజ్ చేయించుకునే విధంగా మున్సిపల్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ నుండి మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ ఎల్.ఆర్.ఎస్ పురోగతి పై కలెక్టర్లతో వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్.ఆర్.ఎస్ గడువు ఏప్రిల్, 30 వరకు పొడిగించడం జరిగిందని అదేవిధంగా 25 శాతం రాయితీ సైతం ఇస్తున్నందున పెండింగ్ లో ఉన్న కచ్చా లే అవుట్లు, ప్లాట్లు ఎల్.ఆర్ ఎస్ కట్టించి రెగ్యులరైజ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి వివరిస్తూ వందపర్తి జిల్లాలో 48,423 దరఖాస్తులకు గాను 38,726 మందికి ఫీజు చెల్లించాల్సిన సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతిరోజూ ఫోన్ చేసి సమాచారం ఇచ్చేందుకు 55 మంది మున్సిపల్ సిబ్బందికి బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 7405 మంది తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు రూ . 9.28 కోట్లు ఫీజులు చెల్లించడం జరిగిందన్నారు. 3602 ప్లాట్లకు క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వు కాపీలు సైతం జారీ చేయడం జరిగిందన్నారు. శనివారం మరోసారి డాక్యుమెంటేషన్ చేసే వారిని, లే అవుట్ ప్లానర్ లతో మున్సిపల్ కమిషనర్లు సమావేశం నిర్వహించి ఏప్రిల్ 30 గడువు లోగా అత్యధిక శాతం కచ్చా లే అవుట్లు, ప్లాట్లను క్రమ బద్ధికరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలలో చక్రతీర్థం : ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్



**లింగాల,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని ఎంతో ప్రాచీన చరిత్ర కలిగిన పురాతన దేవాలయం శ్రీకోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా ఆనవాయితీగా వస్తున్న సాంప్రదా య ప్రకారం ఎంతో వైభవంగా చక్రతీర్థ స్నానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండ రామస్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బ్రహ్మోత్స వాలు, జాతరలను భవిష్యత్తు తరాలకు అందిస్తూ దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అనంతరం శాస్త్రక్తంగా చక్రతీర్థ కార్యక్రమంలో భాగంగా సీతారామ లక్ష్మణ హనుమం తుని ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించిన పల్లకిపై ఉంచారు. మంగళ వాయిద్యాల మధ్య ఆలయం నుండి ఊరేగింపుగా పల్లకి లో ఉత్తమ మూర్తులను కోనేరు వద్దకు తీసుకుని వచ్చి ఆలయ అర్చకులు దారూరు రామాచార్యులు మంత్రోచ్చాం ణలు, వేదమంత్రాలు , మేళ తాళాల నడుమ కనుల పండువగా చక్రతీర్థ స్నానాన్ని ఆచరింప చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులకు పల్లకిలో అలంకరింపచేసి అభిషేకం, పుష్పాలంకరణ చేపట్టి హారతి నిచ్చారు. కోనేరు వద్ద నుండి బయలుదేరిన పల్లకి సేవ గ్రామ పురవీధుల గుండా సాగగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. చక్రతీర్థ ఉత్సవమూర్తులను ఉంచిన పల్లకి సేవ కోదండ రామస్వామి ఆలయానికి చేరుకోవడంతో ముగిసింది. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ,నల్లగొండ పెంటయ్య పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సమిష్టి పోషకాలు



**ఊరుకొండ మేజర్ న్యూస్** చిరుధాన్యాలతోనే సమిష్టి పోషకాలం లభిస్తాయని అంగన్వాడీ టీచర్ సంతోష సూచించారు. గురువారం మండల పరిధిలోని జగబోయినపల్లి గ్రామంలో నిస్థానిక అంగన్వాడి కేంద్రం పోషకపక్ష చిరుధాన్యాల ఆహార వంట ప్రదర్శన కిషోర్ బాలికలు. బాలింతలకు పోషక విలువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. చిరుధాన్యాలతో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే పోషకాహారం లబ్ధిదారులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో. గర్భిణీలు. బాలింతలు. కిశోర బాలికలు. గ్రామస్తులు .ఆయా లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు

## మాక్ టెస్ట్‌కు అపూర్వస్పందన



**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన నీట్ మాక్ టెస్ట్ కు అపూర్వ స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుశ్రుత ప్రజా వైద్యశాల డాక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొని ప్రష్నాపత్రాన్ని ఆవిష్కరించారు. పోటీ ప్రణాళిక ప్రకారంగా,పట్టుదల తో చదివినప్పుడే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చాన్నారు. ఇలాంటి పరీక్షల్లో పాల్గొనడం వల్ల ఇలాంటి ప్రశ్నలు వస్తున్నాయో తెలుస్తుందని, సబ్జెక్ట్ పట్ల అవగాహన పెరిగి, ధైర్యం వస్తుందని ఫలితంగా ఉన్నత చదువులోనూ రాణించగలుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులను, పరీక్షల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్ గీతాదేవి, అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి, యాజమాన్య సభ్యులు రాఘవేంద్రరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర



**కృష్ణ మేజర్‌న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర అన్నారు. మండలంలోని ఖాన్ దోడ్డి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వార్షిక పరీక్షలు ముగిసిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు స్పోర్ట్స్ మెటీరియల్స్‌ను గురువారం విద్యార్థులకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ఈవారం చివరి వరకు విద్యార్థులకు క్రీడలో మునిగితేలీ రాబోయే నూతన విద్య సంవత్సరానికి విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా పాఠశాలకు రావాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్, వంట నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ సభను విజయవంతం చేద్దాం



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఈ నెల 27న నిర్వహించే బిఆర్ఎస్ వజ్రోత్సవ సభను విజయవంతం చేద్దామని చలో వరంగల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ధరూర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో వెంకటేష్ నాయుడు, వెస్లీఅబ్రహం, రాములు, గార్లపాడు,లక్ష్మయ్య, నరేష్,రవి నాయుడు, వెంకటన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిరులు కురిపిస్తున్న విరులు



- తక్కువ నీరు, ఖర్చు, విస్తీర్ణం ఎక్కువ లాభాలు
- గులాబీ, చామంతి, బంతి సాగుతో మంచి ఆదాయం
- ఫ్లోరికల్చర్ సాగుతో రాణిస్తున్న రైతులు

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** పూల పెంపకానికి ఇతర పంటలతో పోలిస్తే తక్కువ భూమి,తక్కువ నీరు ఎక్కువ ఆదాయం వచ్చే పంట.పూల పెంపకం ద్వారా రైతులు వారి పంటల వైవిధ్యం పెంచుకోవచ్చు,సాంప్రదాయ పంటలలైన వరి,మొక్కజొన్న,జొన్న,రాగులతో పాటు వాణిజ్య పంటగా పూలను పండిస్తూ రైతులు లాభాలు గడిస్తున్నారు.మండల పరిధిలోని కామారం,పల్లెగడ్డ,మల్కాపురం,కొల్లూరు శివారి పలు గ్రామాల రైతులు పూల పెంపకం ద్వారా మంచి ఆదాయం పొందుతున్నారు రైతులు.బంతి,చామంతి,గులాబీ వంటి పూలను మండల పరిధిలో సాగు చేస్తున్నారు. పూలకోసం మార్కెట్లో ఎల్లప్పుడూ గిరాకీ ఉంటుంది,పండుగలు,శుభకార్యాలు, పెళ్లిళ్లు ఇతర ప్రత్యేక సందర్భాల్లో మరింత ధరలు పెరుగుతాయని అంటున్నారు రైతులు.గులాబీ అతి ముఖ్యమైన పంటగా భావిస్తారు,గులాబీలో రకాలు గ్లాడియేటర్,బేబీ పింక్,సోఫియా లారెన్స్ ఉంటాయి,వీటి మొక్కలు రూ.25 ఒక మొక్క చొప్పున కొంటారు,ఈ మొక్కలను ఒక్కసారి నాటితే 10సంవత్సరాల వరకు పంటనిస్తుంది.వీటి ధర మార్కెట్లో కిలో రూ.400 నుండి రూ.500 వరకు ఉంటుంది.పండగలు శుభకార్యాల సమయాలలో ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.గులాబీ తర్వాత చామంతి పసుపు,తెలుపు,ఎరుపు, గులాబీ ఊదా రంగుల్లో లభిస్తాయి. ఈ పూలు కిలో రూ.300 నుండి రూ.600 వరకు ఉంటుంది.పూల నాణ్యతను బట్టి ధరలు మారుతూ ఉంటాయి.పండుగలు,శుభకార్యాలు, ప్రత్యేక సందర్భాలలో ఈ పూల ధరలు మరింత పెరుగుతుంది,బంతి మొక్కలు రూ.4 ఒక మొక్క చొప్పున కొని ఇందులో పసుపు,బంగారు పసుపు నుండి నారింజ రంగులో ఉంటాయి,ఈ బంతి పంటను నాటిన నుండి 90 రోజులలో పువ్వులు వికసిస్తాయని,ఇవి సంవత్సరం పొడవునా పువ్వులను ఇస్తాయి.మార్కెట్లో వీటి ధర కిలో రూ.60 వరకు పలుకుతుంది. రైతులు తక్కువ ఖర్చుతో తక్కువ సస్యరక్షణతో,తక్కువ నీటి ఖర్చుతో పూల తోటల పెంపకం లావదాయకంగా ఉంటుందని,పర్యావరణ పరిరక్షణలో కూడా ఈ పూల తోట పెంపకం సహాయకారిగా ఉంటుందని,సంవత్సరం పొడవునా గిరాకీ ఉంటుందని,అన్నింటికి మించి రైతులకు మంచి ఆదాయం వనరుగా ఉంటుందని,బోరు బావులలో తక్కువ నీరు ఉన్న రైతులు వరి,వేరుశనగ,మొక్కజొన్న,ప్రతి వంటి పంటలను కాకుండా,ఈ పూల పెంపకం ఎంచుకుంటే మంచి ఆదాయాన్నిచ్చే మార్గంగా ఉంటుందని అంటున్నారు రైతులు.

## అంగరంగ వైభవంగా ప్రబంధ వాఙ్మయము సాహిత్యాను శీలనము



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రబంధ వాఙ్మయము సాహిత్యాను శీలనము ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహించారు. ప్రత్యేక అతిథిగా ఆచార్య డిఎస్ఆర్ రాజాసింగ్ ఆర్జేడి కళాశాల విద్య గౌరవ అతిథులు, పాలమూరు విశ్వ విద్యాలయం జి.మధుసూదన్ రెడ్డి ,ప్రిన్సిపాల్ పీజీ కాలేజ్ మహబూబ్నగర్,కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి. రాజేంద్రప్రసాద్ , డాక్టర్ వైస్ ప్రిన్సిపాల్ పద్మా అనురాధ ,వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్ ,డాక్టర్ పద్మవతి ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల డాక్టర్ పద్మావతి , డాక్టర్ జి సుకన్య ,ప్రధాన చార్యులు బి.ఆర్.ఆర్ జిడీసీ జడ్చర్ల ప్రధాన ఆచార్యులు ,ఆత్మీయ అతిధులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ,ప్రముఖ సాహిత్య వేత జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు , కీలకోపన్యాసకులు ఆచార్య సంగనభట్ల నరసయ్య ,విశ్రాంత ప్రధాన చార్యులు, ప్రముఖ సాహితీవేతలు స్వాగత నృత్యం ప్రబంధ వాఙ్మయము సాహిత్యాను శీలనము ద్వారా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ,నేటి కాలంలో కవులు అంతరించిపోతున్న తరుణంలో ఈ కళాశాలలో ఒక్కరోజు జాతీయ సదస్సులో భాగంగా ప్రబంధ వాఙ్మయము సాహిత్యాను శీలనము జాతీయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ ప్రబంధ వాఙ్మయం, వలన హాస్యము, చతురత, వర్ణన, శృంగారం, కథ, అనేక అంశాల ద్వారా ఆనాటి జీవన విధానం ఆనాటి స్థితి గతులు, ఆనాటి ఆర్థిక పరిస్థితులు, వారి ఆహాభావాలు ఏ విధంగా ఉన్నాయో ప్రిన్సిపాల్ తెలియజేశారు.కీలక ఉపన్యాసకులు సంగనభట్ల నరసయ్య మాట్లాడుతూ, ప్రబంధాలు సంస్కృతాలు సాంప్రదాయాలు, ఆచారాలు అనే సంస్కృతి అనేది ఉత్తమమైన పద్ధతినే అనుసరించడమే సంస్కృతి అని తెలియజేశారు. అతిథి కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ,ప్రబంధాలు నాడు రేపు అనే అంశంపై సుదీర్ఘంగా మాట్లాడారు. కార్యక్రమంలో జాతీయ సదస్సులో పత్ర సమర్పకులు ఆన్లైన్లో పారిజాతపరహరణం, శ్రీకృష్ణదేవరాయల ఆముక్తమాలద విశిష్టత గురించి వివరించడం జరిగినది. ముగింపు కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ డాక్టర్ కే. రాజ్ కుమార్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్. కార్యక్రమంలో తెలుగు విభాగ అధిపతి డాక్టర్ లక్ష్మీనరసింహారావు, ఫిజిక్స్ డిపార్ట్మెంట్ కేశవర్ధన్ సార్, కామర్స్ డిపార్ట్మెంట్ మధుసూదన్ శర్మ, శ్రీకృష్ణుడు, లింగమయ్య, అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం విద్యార్థులు, పాల్గొన్నారు.

## మహిళల చైతన్యం తోనే మార్పు సాధ్యం : సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిర




**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్,**మహిళల చైతన్యం తోనే సమాజం లో మార్పు సాధ్యమని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి డి ఇందిర అన్నారు .గురువారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఆమె తెలిపారు.మన చుట్టుపక్కల జరిగే లైంగిక వేధింపులు, లైంగిక దాడి ఘటనలను చూసినా విన్నా వెంటనే 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు.ఇలాంటి ఘటనలు జరుగుతున్న సమాచారాన్ని గోప్యంగా ఉంచడం ఆ నేరానికి మనము కూడా సహకరించినట్లేనని ఆమె తెలిపారు.మహిళా సంఘాలలోని సభ్యులు బాల్య వివాహాలు ,బాల కార్మికుల అంశాలపై అవగాహన ఉండాలని ఆమె సూచించారు.గ్రామాలలో ఎక్కడో ఒకచోట బాల్యవివాహాలు జరుగుతూనే ఉన్నాయని వాటి సమాచారాన్ని మహిళా సంఘాల సభ్యులు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి మహిళా సభ్యురాలు సహకారం అందించాలన్నారు.నిరుపేదలైన మహిళలకు న్యాయ సహకారం కూడా అందిస్తామని ఆమె తెలిపారు.జిల్లాలోని మండలం ఫోక్సో కేసుల్లో ముందుందని ఆమె గుర్తు చేశారు.ప్రతి మహిళ న్యాయ, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.అంతకుముందు స్థానిక ఎస్సై రామ్ లాల్ నాయక్ మాట్లాడుతూ మన చుట్టూ నిత్యం మైనర్లు, మహిళలపై జరిగే లైంగిక దాడుల సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందించాలని అప్పుడే నేరాలను కట్టడి చేయవచ్చన్నారు.అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సీనియర్ సివిల్ జడ్జి సందర్శించి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.అక్కడి నుంచి నేరుగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి మాట్లాడారు .ప్రతి విద్యార్థి చదువులో రాణించాలని ,మంచి మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని ఆమె సూచించారు .పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ ఎల్లన్న, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఏపిఎం విష్ణు చారి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు పద్మ, పర్సనల్ వాలెంటర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నదర్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్టేజ్ షెడ్డు నిర్మాణం



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ పట్టణంలోని చిన్నదర్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉడతల జంగారావు స్మారకార్థం ఐదు లక్షల రూపాయలతో స్టేజి, షెడ్డు నిర్మాణం చేపట్టి గురువారం ప్రారంభించారు. ప్రముఖ వ్యాపారవేత్త జంగారావు కుమారుడు ఉడతల భాస్కరరావు, హన్వాడ మండల ఎంఈఓ గోపాల్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ తో కలిసి ప్రారంభించారు. బడుగు బలహీనవర్గాల పేద పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు స్టేజి రూపంలో సహకారం అందించడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులోనూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లకు సేవలు అందించేందుకు కృషి చేస్తామని స్టేజ్ నిర్మాణ దాత భాస్కరరావు తెలిపారు. ఎంఈఓ గోపాల్ నాయక్ ప్రధానోపాధ్యాయు లు ఇతర ఉపాధ్యాయులతో కలిసి భాస్కరరావును శాలువాలతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

## దిష్టి బొమ్మ దగ్నం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ (పెబ్బేరు) :** పెబ్బేరు పట్టణ కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మరియు పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై రాజకీయ కక్షా సాధింపు చర్యలో భాగంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దన్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల అధ్యక్షుడు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అక్కి శ్రీనివాస్ గౌడ్ .టౌన్ అధ్యక్షులు వెంకట్ రాములు .మాజీ జిల్లా %ాజ% సెల్ అధ్యక్షులు గంధం రాజశేఖర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతే రాములు,మాజీ కౌన్సిలర్ ఎల్ల స్వామి,మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాల చందర్,పెబ్బేరు పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, తోకల సత్యనారాయణ, రణధీర్ రెడ్డి. యాపర్ల రాంరెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి, గుమ్మడం రామిరెడ్డి, దయాకర్ రెడ్డి, షకీల్, జైపాల్ రెడ్డి,ఆశన్న నాయుడు, వెంకటేష్, కాటమోని వెంకటయ్య గౌడ్, గుమ్మడం రాఘవేందర్, పెంచికలపాడు జనార్ధన్,రంగం నరసింహ ,రమేష్, కంచిరావుపల్లి రాము, టైలర్ రాజు, అంజు గౌడ్ బీచుపల్లి గౌడ్,జాంగిర్ మరియు వార్డు ఇన్చార్జులు వినయ్, సునీల్, సర్వేశ్, శివ సాయి పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య - ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్



**కృష్ణ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ బడుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్ తెలిపారు. జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్షణ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని ముడుమాల్ గ్రామల్లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా గ్రామల్లోని నాలుగు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి 5సంవత్సరాలు కల్గిన పిల్లలను గుర్తించిన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో నూతన విద్యా ప్రమాణాలతో బోధన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ ఇవ్వడంతో పాటు అల్పాహారం, రాగిజావ, సన్నబియ్యంతో కూడిన నాణ్యమైన మధ్యాహ్న భోజనం సౌకర్యాలను అందిస్తున్నట్లు తల్లిదండ్రులకు వివరించారు. కాబట్టి బడి బయట పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని, ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుర్తించిన పిల్లలను ప్రాథమిక పాఠశాలలో 1 వ తరగతిలో చేర్పించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్, అంగన్వాడీ టీచర్లు సునీత, కవిత, దౌలత్ బీ, వెంకటేశ్వరమ్మ, సోఫీ ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులు చిన్నతనం నుంచే వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొని పోటీతత్వం అలవర్చుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయం లో వివిధ పోటీపరీక్షల్లో బహుమతులు సాధించిన శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నాసా కాంటెస్ట్ పోటీల్లో ( అడ్వాన్స్ డ్ ఫార్మింగ్ బియాండ్ ఎర్త్ ) ప్రాజెక్ట్ ద్వారా వనపర్తి శ్రీ చైతన్య హైస్కూల్ లో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థులు ( లూనా టీం) ద్వారా రాష్ట్ర స్థాయిలో మూడో బహుమతి ని సాధించారు. దీంతో నాసా ప్రాజెక్ట్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు ఆడెం.మనస్వీ యాదవ్, వర్షిణి, వినూత్న, శ్రావ్య, అద్వీత లకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ ను అందించి ప్రత్యేకంగా అభినందించారు. దీంతో పాటు ఐఎన్ టీఎస్ వో పరీక్షల్లో గ్రాండ్ ప్రైజ్ సాధించిన విద్యార్థి సూర్య వర్షిత్ కృష్ణ కు ల్యాప్ టాప్ ను బహుమతిగా అందించారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో పోటీ పరీక్షలు రాసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ కోరారు.రాష్ట్ర స్థాయి లో బహుమతులు సాధించిన స్టూడెంట్లను ఏజీఎం భాస్కర్ రెడ్డి, కోఆర్డినేటర్ గోపి, డీన్ అచ్యుత్, ప్రిన్సిపాల్ జవహార్ బాబు, గైడ్ టీచర్ రమాదేవీ లు ప్రత్యేకంగా అభినందించారు.

## అమీన్‌పూర్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం అమీనాపూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మిపతి గౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతయి. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చుఅన్నారు. అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన మరియు ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డిగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ మరియు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మిపతి గౌడ్ మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారి రజిత , పోలీస్ అధికారి దేవేందర్, శేఖర్ రెడ్డి, పార లీగల్ వాలంటీర్స్, సత్య సుకన్య , ఉమా , వర్ష మరియు అంగన్వాడీ టీచర్స్, ఆశావర్కర్లు, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## మల్లీశ్వరి మృతికి కారణమైన జాన్ రెడ్డి ని కఠినంగా శిక్షించాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో దళిత యువతులకు రక్షణ కరువైందని స్వేరో సీనియర్ నాయకులు దుబ్బ నాగేష్ పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా బొక్క ముంతల వహవాడ్ గ్రామానికి చెందిన ధర్మరపు మల్లీశ్వరి అనే 27 ఏళ్ల దళిత యువతి కులవివక్షతో ఆత్మహత్య ఈ సందర్భంగా పేర్కొన్నారు. బుధవారం మల్లేశ్వరి మృతికి కారణమైన కుక్కల జాన్ రెడ్డిని ఉరితీయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. స్వేరోస్ సీనియర్ నాయకులు దుబ్బ నాగేష్ మాట్లాడుతూ కుల వివక్షతో మల్లీశ్వరి మృతి చెందిందని వారన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని నిందితులను ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న స్టాఫ్ నర్స్ మల్లీశ్వరి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. దళితులపై దళిత యువతులపై రాష్ట్రంలో అనునిత్యం ఎక్కడో చోట దాడులు జరుగుతూనే ఉన్నాయని వారి సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మల్లీశ్వరి మృతికి కారణమైన కుక్కల జాన్ రెడ్డిని వెంటనే ఉరితీయాలని డిమాండ్ మల్లీశ్వరి కుటుంబానికి న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా స్వేరోస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీముడు, సీనియర్ పాత్రికేయులు బుల్లె రాజన్న, డివిజన్ అధ్యక్షులు కిషోర్, వెల్దండ మండల అధ్యక్షులు గడుసు శివ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్, నాయకులు విష్ణు, ఊరుకొండ మాజీ సర్పంచ్ రాజు, తిమ్మాయిపల్లి శివ తదితరులు ఉన్నారు.

## ఈడికి వేతనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా పీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈడికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించి ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను కేసుల పేరుతో బెదిరిస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆరోపించారు నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను కక్షపూరితంగా నమోదు చేశారని ఎఐసిసి టి పి సి సి పులుపుమేరకు మండల కేంద్రాల్లో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి టౌన్ అధ్యక్షుడు శివన్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ ఆర్ టి ఐ చైర్మన్ కొంకి రమేష్ మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు ఉపాధ్యక్షులు నాగ శేషు యాదవ్ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి బాల పిరు వెంకటయ్య మహిళా సంఘాల అధ్యక్షులు వెంకటమ్మ గంటా వెంకట్ రెడ్డి కొంకలి కృష్ణయ్య ఎండి ఖాలిక్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు

## 22న జిల్లా సదస్సు




**పాలమూరు మేజర్ న్యూస్:** మే 24 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 22న సిఐటి జిల్లా కార్యాలయంలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సన్నాక సదస్సు 20 సార్లు నట్టు సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కురుమూర్తి తెలిపారు. గురువారం సిఐటీ యూ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్మిక సంఘాల జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సన్నాహక సదస్సులో సిఐటియు, ఎఐటియుసి, ఐ ఎన్ టియు సి, టిఎన్ టి యు సి, బి ఆర్ టి యు ,హెచ్ ఎం ఎస్, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొనబోతున్నారని ఆయన తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, అధిక ధరలు తగ్గించాలని ,కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ బోనస్ గ్రాటిటీ పెన్షన్స్ సౌకర్యాలు కల్పించాలని, ప్రవేటీకరణ, కాంట్రాక్టీకరణ, ఔట్సోర్సింగ్ విధానాల రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని. వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టాన్ని ప్రకటబందిగా అమలు పరచాలనే డిమాండ్లతో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్ గౌడ్, బీడీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, అంగన్వాడీ యూనియన్ నాయకులు రాలు అనురాధ, ఐద్వా జిల్లా కార్య దర్శి పద్మ, నాయకులు ఆంజనేయులు, నారాయణ, రామాంజనేయులు, నరసింహులు పాల్గొన్నారు.

## గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన కుమారి సంజనను అభినందించిన ఎస్పీ డి జానకి



**పాలమూరు మేజర్ న్యూస్:** కూచిపూడి నాట్య ప్రదర్శనలో ఏకధాటిగా నృత్యం చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన 14 ఏళ్ళ కుమారి మాడమోని సంజన ను ఎస్పీడీ జానకి అభినందించారు. గ తేడాది హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో 42 18 కళాకారులతో జరిగిన కార్యక్రమంలో సంజన పాల్గొన్నారు.మహబూబ్ నగర్ రైతు బజార్ లో కూరగాయల వ్యాపారం చేస్తున్న ఆమె తల్లిదండ్రులు మాడమోని చందు, భాగ్యలక్ష్మి లతో గురువారం ఎస్పీని కలిశారు. చైతన్య సెంట్రల్ స్కూల్ లో 9 వ తరగతి చదువుతూ, స్థానిక వైష్ణవి ఆర్ట్స్ అకాడమీలో క్లాసికల్ డ్యాన్స్ టీచర్ విజయలక్ష్మీ దగ్గర గత 9 సంవత్సరాలుగా కూచిపూడి నాట్యం నేర్చుకున్నట్లు వారు తెలిపారు. చదువులో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చి, జిల్లా కు మరింత మంచిపేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు.

## దారి క్లియర్ చేయాలని కమిషనర్‌కు వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకు ర్తి పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా పోస్ట్ ఆఫీస్ ప్రక్కల ఉన్న దారి క్లియర్ చేయాలని కోరు తూ కాలనీవాసులు, దుకా ణదారులు గురువారం ము న్సిపల్ కార్యాలయంలో మేనేజర్ రాజకుమారికి వినతి పత్రం అంద జేశారు. వారు మాట్లాడుతూ దారికి అడ్డంగా పండ్ల షాపు, బోండాల షాపు ఉండడంతో వచ్చిపోయేందుకు ఇబ్బందిగా ఉందని వారు పేర్కొన్నారు, దారికి అడ్డంగా పెట్టకుని వ్యాపారం చేసుకుంటున్నా వారిని వెంటనే వేరే చోటికి మార్చి దారి క్లియర్ చేయాలని వారు కోరారు, వినతి ఇచ్చిన వారిలో శ్రీనివా స్, ఖయ్యూం, సత్యం, పరమేష్, ముకురం, శేఖర్, ఆకాష్, శ్రీను నాయక్, శంకర్ నాయక్, శ్రీనివాస చారి, ఫయాజ్, ముకుంద, తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారంతోనే చిన్నారులు ఆరోగ్యం - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులువిట్టల్ నాయక్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** అంగన్వాడీలో ఇచ్చే పౌష్టికారంతోనే బాలింతలు ,చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని కాంగ్రెస్ నాయకులు విటల్ నాయక్ తెలిపారు. మండలంలో ఉన్నావు ఇప్పటి తండా గ్రామపంచాయతీ లోని పౌష్టిక పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, అంగన్వాడి సూపర్వైజర్ భాగ్యలక్ష్మి ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు గౌడ్, అంగన్వాడీ టీచర్లు సోనమ్మ, వినోద తిరుపతి బాయి, మాజీ సర్పంచ్ శాంతి, ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన చెదురుపల్లి పుష్ప మృతి చెం దారు. గురువారం తన అను చరుల ద్వారా విషయం తెలు సుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాయితీ ఆశాదీప్ రెడ్డి మృతురాలి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణసాయంగా 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని తన అనుచరుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు, కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, పేద ప్రజలకు ఏ ఆపద వచ్చినా అండగా నిలుస్తూ తన వంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నారని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, సందీప్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు పంపిణీ



**వెల్దండ. మేజర్ న్యూస్.** మండల పరిధిలోని. తిమినోపల్లి. బుడ్డోనిపల్లి. గ్రామాలలో గురువారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో. మండల పశు వైద్యాధికారి. శ్యాంసుందర్. సమక్షంలో పశువులకు. గాలికుంటు వ్యాధి రోగ నిర్ధారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ. రైతులు. పాడి రైతులు పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో. పశు వైద్య సిబ్బంది. నరేష్ రెడ్డి. నరసింహ. ఫణిందర్ రెడ్డి. శ్రీను. తిరుపతయ్య. గోపాలమిత్రలు. బాలు. మొగులయ్య. సాయిబాబు. విజేందర్. రైతులు. ప్రశాంత్ రెడ్డి. జంగారెడ్డి. శేఖర్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు



**ధరూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా గద్వాల టూ ధరూర్ రోడ్డులో రెండు బైకులు ఢీకొని మాల్ దొడ్డి గ్రామానికి చెందిన రాము మరియు కే.టి.దొడ్డి గ్రామానికి చెందిన కురువ రేవన్న కు తీవ్ర గాయాలయ్యాయి. ఒకరికి కాలు విరగగా మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలియజేశారు. రోడ్డుపై ఉన్న గుంతలను తప్పించబోయి ప్రమాదం జరిగినట్లు తెలియజేశారు. ధరూర్ మండల కేంద్రంలోని గద్వాల్ వెళ్లే దారిలో చాలావరకు గుంతలు పడ్డాయి వాటిని వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు వెంటనే గుంతలు పూడ్చి బాగు చేసి ఇటువంటి ప్రమాదాల బారిన పడకుండా చూడాలని వాహనదారులు కోరారు.

## ఎస్ఏ2 పరీక్షలను పరిశీలించి మార్కులను ఆన్లైన్లో ఎంట్రీ చేయాలి : ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ధరూర్ పాఠశాలను సందర్శించి ఎస్ఏ2 పరీక్షల నిర్వహణను పరిశీలించడం జరిగింది. అన్ని పరీక్షలకు సంబంధించిన మార్కులను ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా కేజీబీవీ ధరూర్ పాఠశాలను సందర్శించి ఎస్ఏ2 పరీక్షలను పరిశీలించడం జరిగింది. ఉపాధ్యాయులు కరెక్షన్ చేసిన పరీక్ష పేపర్లను పరిశీలించి అన్ని తరగతుల విద్యార్థులు మార్కులను ఆన్ లైన్ లో ఎంట్రీ చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది.

## చిరుతల పరిశీలనకు కెమెరాల ఏర్పాటు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** గత కొన్ని రోజులుగా మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామ శివారులో గల ద్యావర గుట్టలో స్థావరం ఏర్పాటు చేసుకుని ఉంటున్న చిరుతల గురించి స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతూ,బిక్కు బిక్కు మంటూ కాలం వెళ్లదిస్తున్నారు.ప్రతిరోజు సాయంత్రం సమయంలో చిరుతలు కనిపిస్తున్నాయని స్థానికులు అంటున్నారు.ఈ విషయంపై గురువారం ఫారెస్ట్ అధికారులు స్పందించి డీఎఫ్ఓ సత్యనారాయణ ,ఎఫ్ఆర్ఓ చంద్రయ్య,సెక్షన్ ఆఫీసర్ వెంకటేష్,బీట్ ఆఫీసర్ రమేష్ లు ద్యావరగుట్ట పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం చిరుతల పరిశీలనకై కెమెరాలను ఏర్పాటు చేస్తామని,చిరుతల కదలికలను పరిశీలించి బోన్ల సహాయంతో చిరుతలను పట్టుకొని అటవీ ప్రాంతాలకు తరలిస్తామని ఫారెస్ట్ అధికారులు అన్నారు.కాగా స్థానిక ప్రజలు ఫారెస్ట్ అధికారులకు చిరుతల నుంచి రక్షించాలని వినతిపత్రం సమర్పించారు.

## గుర్తు తెలియని వ్యక్తికి గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయాలు



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** ఉదయం అందాజా . నాలుగు గంటల సమయంలో దేవరకద్ర గ్రామ శివారు లోని ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో %చీం%-167 రోడ్డుపై ఒక గుర్తు తెలియని మగ మనిషి అందాజ 40 సంవత్సరాల వయసు కలిగి, తెలుపు, బ్లూ గీతాలు గల షెట్టు కలిగి, బూడిద రంగు గల నైట్ ప్యాంటు, ధరించి ఉన్నాడు. ఇతనికి ఏదో గుర్తుతెలియని వాహనం టక్కరించి వెళ్లిపోగా ఇతనికి ఎడమ చేతుకు, తలకు బలమైన గాయాలు అయినవి. అట్టి వ్యక్తిని 108 అంబులెన్స్ లో మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొని వెళ్లి చేర్పించడం జరిగినది. అతను ప్రస్తుతం మాట్లాడలేని స్థితిలో ఉన్నాడు. అతని పేరు శ్రీను అని చెప్పున్నాడు, అతను పేరు ఒకటి మాత్రమే చెప్పున్నాడు ,మిగతా విషయాలు చెప్పడం లేదు అతని యొక్క అడ్రస్ తెలియడం లేదు. కావున పై వ్యక్తి ని ఎవరైనా గుర్తు పట్టినచో దేవరకద్ర ఎస్సై నాగన్న కి సమాచారం ఇవ్వగలరు. వారు తెలిపారు.

## బదిలీపై వెళ్లిన జిల్లా జడ్జ్ ను సన్మానించిన రఘువీర్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నారాయ ణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ గురువారం బదిలీపై వెళ్ళినారు. అందుకు వారి చాంబర్లో కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ కలిసి వీడ్కోలు సన్మానం చేయడం జరిగింది. నారాయణపేట జిల్లా కోర్టు జిల్లా జడ్జి ఇన్నాళ్లు కొనసాగి గురువారం ఇక్కడి నుండి మహబూ బాబాద్‌కు బదిలీపై వెళు న్న సందర్భంగా శాలువాతో పూలమాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏది ఏమైనప్పటికీ నారాయణపేట న్యాయవాదుల మంచిని మాత్రమే మీ వెంబడి తీసుకు వెళ్లండని వారితో కోరినారు. గత మూడు సంవత్సరాలుగా నారాయణపేటలో వారు చేసిన సేవలకు ధన్యవాదాలు తెలిపినారు.

## గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మత్తులు చేయించిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రం నుండి గద్వాల వెళ్లే రహదారిపై ఏర్పడ్డ గుంతల కారణంగా ఇటీవల జరిగిన వరుస ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని టీవీ 19 న్యూస్ ప్రతినిధి ధరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతల నుంచి వాహనదారులకు తాత్కాలిక మోక్షం కల్పించారు. ధరూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి చొరవతో గుంతల పూడిక పనులు శరవేగంగా జరిగాయి. గుంతల వల్ల ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు తాత్కాలిక మరమ్మత్తులతో కాస్త ఉపశమనం పొందారు. ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన శ్రీనివాస్ రెడ్డి చేయూతపై వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు రోడ్డును పూర్తిస్థాయిలో ప్యాచ్ వర్క్ చేసేందుకు ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహకారంతో వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు తమవంతు కృషి చేస్తామని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికలు వెంటనే నిర్వహించి స్థానిక సంస్థల పాలనను గాడిలో పెట్టాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు జి.అశోక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో గురువారం తహసీల్దార్ శ్రీరాములుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గ్రామ పరిపాలన పూర్తిస్థాయిలో నిర్వీర్యమై ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఎన్నికలు నిర్వహించి సమస్యలను పరిష్కారించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో అధికారులు నిధులు లేక మురుగు కాలువ శు భ్రత చేపట్టకపోవడంతో కాలనీలని కంపుకొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త సేకరణ, వీధిలైట్ల పునరుద్దరణ, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో పారదర్శకత లోపించిందని ఆరోపించారు. పారిశుధ్యం లోపంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహించి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పదకాల ఫలాలు అందేలా చర్యలు తీస కోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సీపీఎం నాయకులు చంద్రశేఖర్, మహమూద్, పరుశరాం, రమేష్ ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**గండీడ్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రుసుంపల్లి,చిన్న వార్వాల్, జిన్నారం,జక్లపల్లి, రంగారెడ్డిపల్లి,మన్సూర్ పల్లి, కొండాపూర్,వగిద్యాల గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.క్వింటాల్ వరి ధాన్యానికి అందిస్తున్న మద్దతు ధరతో పాటు, సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ అదనంగా లభిస్తుందని, రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంత లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, బీసీ సెల్ అధ్యక్షులు శంకరయ్య, ఏపీఎం బాలకృష్ణ,ఏఈఓలు శివలీల,సమత,గౌతమి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశిరెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్,భీమయ్య,యాదయ్య గౌడ్,మోహన్ రెడ్డి,తిమ్మారెడ్డి, తిరుపతయ్య, దస్తయ్య,రాజు, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు -ప్రధానోపాధ్యాయురాలు సంతోషి



**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్త్ సాధ్యమని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి అన్నారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని ఆలంపల్లి లో ఉపాధ్యాయ బృందం తో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్యం పరిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, యూనిఫాం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, కంప్యూటర్,విద్యతో పాటు సైన్స్ ల్యాబ్ ,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నూతన విద్యా పద్దతుల ద్వారా భోధన చేస్తున్నారని పేర్కొన్నారు.కావున గ్రామాల్లో బడిబయట ఉన్న ప్రతి విద్యార్థిని వచ్చే విద్యా సంవత్సరంలో తమ పిల్లలను ప్రభుత్వ బడికి పంపించాలని తల్లిదండ్రులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహులు, నరేందర్, ఖాసీం ఆలీ, రమేష్, భారతి, నాగేష్, సౌమ్య, ప్రాథమిక పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు రవి తేజ, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణానికి ఒక్క లక్ష విరాళం



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని పెదకడుమూరు గ్రామంలో జమ్మలమ్మ ఆలయ నిర్మాణానికి పెద్ద కడుమూరు గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు విరాళం అడగగా, తక్షణమే స్పందించి బుధవారం రోజు నర్వ మండల పిఎసిఎెచ్ చైర్మన్ ఎల్ శ్రీనివాస్ రెడ్డి రూ,100000 ఒక్క లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. ఆ జమ్మలమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని పెదకడుమూరు గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కోరారు. గ్రామ పెద్దలు చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని శాలువతో సన్మానించి అభినందలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు పెద్దన్న, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, డీలర్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరగొద్దు : ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి గురువారం సింగల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో రెండు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల నుండి వచ్చిన వరి ధాన్యాన్ని తేమ శాతం పరిశీలించి, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను పొందాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే సన్నారకం ధాన్యానికి ప్రభుత్వం ఇస్తున్న 500 బోనాస్ తోపాటు, వరి కొనుగోలు వేగవంతంగా చేపట్టాలని ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను కోరారు. ప్రభుత్వ సెంటర్ల ద్వారా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేలా, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అవగాహన కల్పించాలని, ఏర్పాటు చేసిన కేంద్రాలలో తాగునీటి సౌకర్యం, సేదతీరెందుకు నీడ,అవసరమైన గన్ని బ్యాగుల సౌకర్యం ఉండేలా చూడాలని ఆయన కోరారు. వరి కొనుగోలు విషయంలో అవకతవకాలు జరుగుతే ఎవరిని ఉపేక్షించ కుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే వెంట మండల తహసీల్దార్ లక్ష్మి దేవి, ఉమ్మడి మండల సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్,సత్యశిలా రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పర్వతాలు, ఎక్కే వెంకటేష్, నాగపూర్ మాజీ ఎంపీటీసీ కరుణాకర్ రెడ్డి, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు

## భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తుంది

### - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గద్వాల్ మార్కెట్ యార్డ్ లోని భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ పాల్గొని,భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు.భూ భారతి చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. గతంలో ధరణిలో మన జిల్లా టాప్ 10 స్థానంలో ఉందాని తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్లో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు, వారసత్వ భూముల మ్యూటేషన్‌ను గడువులో పూర్తిచేయడం, హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత నిబద్ధతతో పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దు చేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని,భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు.మే 1వ తేదీ నుంచి గ్రామ పాలన అధికారుల నియామకంతో భూ సమస్యలు సులభతరం అవుతుందని తెలిపారు.గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతు వేదికల వద్ద ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీవో శ్రీనివాస రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ సుభాన్ గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## ఈడీని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్న మోదీ

### - బిజెపి ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలోనే ఎండగడతాము

### - టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి



**గద్వాల మేజర్ న్యూస్:** సిబిఐ,ఈడి లాంటి దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రతిపక్షాల నాయకుల పై అక్రమ కేసులు బనాయిస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి ఆరోపించారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య ఆదేశానుసారం విలేకరులతో ఒక ప్రకటనలో ధరూర్ రవి మాట్లాడుతూ. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఈడి ని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు బనాయిస్తూ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు తెగనమ్ముతూ ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతున్నారని ఆరోపణలు గుప్పించారు. అడ్డగోలుగా బ్యాంకుల్ని ముంచిన కార్పొరేట్ వ్యాపారస్తులకు మద్దతునిస్తూ వారిని దేశం దాటిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలను నిండా ముంచుతుందన్నారు.నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా వ్యవహరిస్తూ సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రతిపక్ష నాయకుల పై తప్పుడు కేసులు పెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలోనే ఎండగడతామన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకుల పై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టి బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రతిఘటిస్తామని ఒక ప్రకటనలో ధరూర్ రవి హెచ్చరించారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామీణ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు .



**గద్వాల మేజర్ న్యూస్:** మానవపాడు మండలం లోని మానవపాడు నుండి చందాపూర్ వరకు రైతులకు ఉపయోగపడే రహదారి నిర్మాణ పనులు పరిశీలించి, గ్రామీణ ప్రాంత రైతుల రవాణా సౌకర్యాల మెరుగుదలకు తోడ్పడే ఈ రోడ్ ఫార్మేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఆలంపూర్ మండలంలోని ర్యాలంలాడు గ్రామంలో పశువుల కొట్టాల నిర్మాణం,నర్సరీ అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల నాణ్యతను సమీక్షించిన అధికారులు వేగవంతంగా సమయపాలనతో పనులను పూర్తి చేయాలని సూచించారు. నర్సరీలను సమర్థవంతంగా నిర్వహించి జూన్ నాటికి నర్సరీలోని మొక్కలు కనీసం మీటర్ ఎత్తులో ఉండేలా అవసరమైన సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అలంపూర్ లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉండేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వంద శాతం పని దినాలు కల్పించాలి. లేబర్ డిమాండ్ పై ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి పనిని సమర్థవంతంగా అమలు చేయాలనీ, ఉపాధి హామీ కూలీలకు నిరంతరంగా ఉపాధి కల్పించాలనీ అధికారులకు సూచించారు. గ్రామాల వారీగా మైక్రో ప్లాన్లు సిద్ధం చేసి, లేబర్ మొబిలైజేషన్‌కు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో 100 మంది కూలీలు హాజరు అయ్యేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. కూలీలకు వేసవి కాలం నేపథ్యంలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు కనీస వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు పద్మావతి, భాస్కర్,కేజీబీవీ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఏపీఓలు పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ సెట్టును విరాళంగా అందించిన రైతు కమిషన్ సభ్యురాలు



**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలోని దిండి చింతపల్లి ఉన్నత పాఠశాలకు కావలసిన కంప్యూటర్ సెట్టును రాష్ట్ర రైతు కమిషన్ సభ్యురాలు భవానీ రెడ్డి గురువారం విరాళంగా అందించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి ఈ ప్రాంతంలోని పాఠశాలలో గల సమస్యలను తెలుసుకుని దిండి చింతపల్లి గ్రామాల్లోని పాఠశాలకు కావలసిన లక్ష రూపాయల విలువ చేసి కంప్యూటర్ ను రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి కేవీయన్ రెడ్డి రామిరెడ్డి గోపాల్ రెడ్డి సమక్షంలో పాఠశాల హెచ్ఎం లలితకు అందజేశారు.

## రాయితీపై మంజూరైన తుంపర సేద్యం పరికరాలు అందజేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో సబ్సిడీపై మంజూరైన తుంపర సేద్యం పరికరాలను ఎమ్మెల్యే మెగా రెడ్డి గురువారం సాయంత్రం రైతులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి టీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఏ ఒక్క రైతుకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ అన్నదాతలకు రాయితీపైన పరికరాలు అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు సత్య షీలా రెడ్డి టౌన్ అధ్యక్షుడుశివన్న సురేందర్ గౌడ్ సురేష్ గౌడ్ ఉద్యాన శాఖ అధికారులు విజయభాస్కర్ తదితరులున్నారు

## మాజీ సింగిల్ విండో చైర్మన్ రఘురామారావుకు నివాళులర్పించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** కేశంపేట గ్రామానికి చెందిన ఉమ్మడి మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు, రేవల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రఘురామారావు యొక్క దశదిన కర్మ సందర్భంగా గురువారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కేశంపేట గ్రామంలో రఘురామరావు స్వగృహంలో అయన చిత్రపటానికి పూలమాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మరణం తనకు చాలా దిగ్భ్రాంతి కార విషయమని, రఘురామ రావు లేని లోటు ఈ ప్రాంత ప్రజలకు,పార్టీకి తీర్చలేనిదని వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలిగించాలని కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని చెప్పారు, అయన కుటుంబనికి అండగా తాను ఉంటానని రఘురామ రావు కుటుంబానికి భరోసా ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల .అశోక్, తిరుపతయ్య, బాలరాజు, శ్రీనివాసులు, చంద్రశేఖర్, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## విద్యతోపాటు ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం : ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** విద్యార్థులకు విద్యతోపాటు ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో అవసరమని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో కరాటే మాస్టర్ సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే విద్యార్థుల విన్యాసాలను తిలకించి ఆనంద వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం విద్యతోపాటు క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు విద్యార్థులు యొక్క నైపుణ్యతను బట్టి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే సూచించారు మాస్టర్ సురేందర్ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ బాలికలు 172 మంది విద్యార్థులు మూడు నెలలు ట్రైనింగ్ నేర్చుకున్నారని తెలిపారు బాలికల పాఠశాల బాలల పాఠశాల విద్యార్థులు కరాటే నేర్చుకున్నారు ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఏవో దీప్తి బాలికల పాఠశాల హెచ్ఎం టి విజయ మాస్టర్ నిఖిల్ యాదవ్ ఇన్స్ట్రక్టర్స్ పవన్ కుమార్ జస్వంత్ వాసుదేవ్ కాశి భాను ప్రకాష్ నాయకులు సత్య శిలారెడ్డి కొంకి వెంకటేష్ శివన్న లోకా రెడ్డి రమేష్ నాగ శేష యాదవ్ తదితరులు ఉన్నారు

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రంగారెడ్డి గూడ గ్రామానికి చెందిన కటేపాగా శ్రీను (30) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూ,ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

# వేసవిలో త్రాగునీరు అందించేందుకు తగిన ఏర్పాట్లు

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, వేసవిలో త్రాగునీరు, అంశాల పై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 754 హాబిటేషన్ కేంద్రాలకు గాను 739 కేంద్రాలకు గ్రిడ్ ద్వారా వాటర్ సప్లై చేస్తున్నట్లు, 15 (పదిహేను) ఐసోలేటెడ్ కేంద్రాలకు లోకల్ సోర్స్ ద్వారా సోలార్ కరెంటు ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో త్రాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఆదేశించారు. వేసవి లో త్రాగునీటిపై కార్యాచరణ ప్రణాళిక ప్రకారం మున్సిపల్, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ మరియు, మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (%వీూణూ%లు) గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులతో కలిసి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీరు అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు అప్లై చేసుకున్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో లోతుగా పరిశీలించాలన్నారు. ఏట్టి పరిస్థితుల్లోనూ అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని అధికారులకు గుర్తు చేశారు.ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు మహిళా సంఘాల ద్వారా రుణ సౌకర్యం అందేలా ఏర్పాటు చేయాలని, దీనిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు అవసరమైన ఇసుకను లబ్ది దారులకు అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,సూచించారు. ఈ కార్యక్రమంలో , %ణ=ణూ% చిన్న ఓబులేసు, డిపిఓ, మిషన్ భగీరథ అధికారులు, %ఓజూ% డిప్యూటీ సీఈఓ గోపాల్, ఆర్ డి వో లు, , ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మేలుకోసమే భూభారతి చట్టం

**- భూభారతి చట్టంపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**వంగూరు మేజర్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతుల మేలుకోసమేనని భూభారతి చట్టంపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఆయన గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో భూభారతి చట్టం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూవివాదాల శాశ్వత పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని ఆయన తెలిపారు. భూభారతి చట్టం ద్వారా భూ రికార్డులలోని తప్పొప్పులను క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది ద్వారా సవరించుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. జూన్ 2 నుండి ఆన్ లైన్ లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని తెలిపారు. రైతులు బ్యాంకు రుణాలకు వెళ్లినప్పుడు భూములకు సంబంధించిన పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేదని భూభారతి పోర్టల్ ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని చెప్పారు. ధరణి లో గల తప్పులను కొత్త భూమి హక్కుల రికార్డు భూభారతి చట్టం ద్వారా సవరణకు అవకాశం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ చేయడానికి ముందు రెవెన్యూ సర్వేయర్ల ద్వారా భూముల సర్వే మ్యాప్ తయారీ చేయబడుతుందన్నారు. మోసపూరితంగా ఎవరైనా ప్రభుత్వ భూదాన్ భూములు అసైన్డ్ ఎండోమెంట్ వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారాలు ఉంటాయని వివరించారు. నూతన భూభారతి చట్టం భూమి వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న భూ సమస్యలను దృష్టిలో ఉంచుకొని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక భూ భారతి చట్టాన్ని నూతనంగా ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయనున్నట్లు వివరించారు .భూభారతి చట్టంపై రైతులు అవగాహన కల్పించుకొని పూర్తిస్థాయిలో సద్వినియోగంచేసుకోవాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమకమిషన్ సభ్యులు ఎన్ కెవిఎన్ రెడ్డి అదనపు కలెక్టర్ అమరేందర్ ఆర్డీవో శ్రీనివాసులు తహసిల్దార్ మురళీమోహన్ డిప్యూటీ తహసిల్దార్ వెంకటరమణ మండలవ్యవసాయ అధికారిని ప్రియదర్శిని కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్లు శంకర్ యాదవ్ గోవర్ధన్ రెడ్డి రాజా రంగారావు సంబంధిత అధికారులు నాయకులు రైతులు పాల్గొన్నారు.

## సోనియా రాహుల్ గాంధీల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నా మోడీ సర్కార్

**- కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూడలేకే అక్రమ కేసులు - ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి**

**- బిజెపి చర్యలకు వ్యతిరేకంగా రాస్తారోకోలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేని మోడీ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు ప్రతిపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని కూడగట్టుకొని వెంటిలేషన్ పై సర్కారును కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు కాంగ్రెస్ పార్టీ పై కక్ష దింపు చర్యలు ఇలాగే కొనసాగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఖిల్లా ఘణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై అవగాహన సమావేశం



**వనపర్తి రూరల్ మేజర్న్యూస్:** మండల పరిధిలోని చిట్యాల గ్రామపంచాయతీ లో గల రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్స్, మరియు పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య పాల్గొని మాట్లాడుతూ అన్ని గ్రామాలలో గల ఇందిరమ్మ కమిటీలు పంచాయతీ కార్యదర్శి కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులు ఎంపిక సక్రమంగా పారదర్శకంగా జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్ రెడ్డి, ఎంపిడిఓ రాఘవ, ఎంపీ ఓ రవీంద్రబాబు, అగ్రికల్చర్ ఆఫీసర్ కురుమయ్య పాల్గొన్నారు.

## పంట పొలాల్లో పక్కకి ఒరిగిన హై వోల్టేజ్ స్తంభాలు - రైతులు కట్టిన డీడీలు మరచిపోయిన విద్యుత్ శాఖ అధికారులు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో హై వోల్టేజ్ కరెంటు స్తంభాలు పంట పొలాల్లో ప్రమాదకరంగా మారిపోయాయి. ప్రమాదకరంగా మారిన స్తంభాలను హైవోల్టేజ్ లైన్ మార్చేందుకు రైతులు డీడీలు కట్టారు. డిడిలు అందుకున్న విద్యుత్తు శాఖ అధికారులు నెలలు గడుస్తున్న సోయితప్పి మర్చిపోయారని రైతులు అగ్రం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి వెళ్లి అడిగిన నిర్లక్ష్య సమాధానంతో వ్యవహరిస్తు న్నారని రైతుల మాట అంటే లెక్కేలేదని పంట కోతలప్పుడు పంటలు వేసేందుకు పొలాలు దున్నుతున్నప్పుడు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రాణాల అరిచేతుల పెట్టుకొని పని చేయవలసి వస్తుందని రైతులు గురువారం ఒక ప్రకటనలో బాధను వ్యక్తం చేశారు. కనీసం వార్తా పత్రికలోనైనా వార్తలు చూసి అధికారులలో మార్పు వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయురాలును సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన డిఇఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా నాగనూల్ కేజీబీవీలో పనిచేసే ఇంగ్లీష్ టీచర్ ఆర్. కళ్యాణిని విధుల నుండి తొలగిస్తూ గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా నాగనూలులో ఇంగ్లీష్ టీచర్ వేధింపులు భరించలేక కేజీబీవీ లో చదువుతున్న 9వ తరగతి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకోవడంతో దీనిపై విద్యార్థినులు ఆందోళనలు చేపట్టిన ఘటనపై నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉత్తర్వుల ఆమోదం ప్రకారం ఆంగ్ల ఉపాధ్యాయురాలు కళ్యాణిని కేజీబీవీ విధుల నుండి తొలగిస్తూ, ఉపాధ్యాయురాలిపై విద్యార్థినిలు చేసిన ఆరోపణలను జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు నాగర్ కర్నూల్ డిఇఓ రమేష్ కుమార్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల ఉపాధ్యాయురాలు కళ్యాణిని కేజీబీవీ విధుల నుండి సస్పెన్షన్ చేసినట్లు డిఈఓ రమేష్ కుమార్ తెలిపారు.

## అటవీ జంతువుల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం పంపిణీ



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ జంతువుల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని ఫారెస్ట్ రేంజ్ అధికారి దేవరాజ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వెల్దండ మండలంలోని సి. రవీందర్ రెడ్డి, గంటల లక్ష్మయ్య, నరసమ్మ, సైదమ్మ, ఊరుకొండ మండలానికి చెందిన బి. ఆంజనేయులు, బి. లక్ష్మయ్య, శ్రీనివాస్ గౌడ్, పి.పద్మ, వంగూరు మండలానికి చెందిన బయ్య శ్రీనివాసులు, బిజినపల్లి మండలానికి చెందిన కుప్పిరెడ్డి ఉపేందర్ రెడ్డి సహా మొత్తం పదిమంది రైతులకు, అటవీ జంతువుల కారణంగా తమ పంటలకు, పెంపుడు జంతువులకు జరిగిన నష్టానికి గాను రూ. 3,12,000 నష్టపరిహారం అందజేయబడింది. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి దేవరాజ్ మాట్లాడుతూ, అటవీ జంతువులు గ్రామాలలోకి లేదా పొలాలలోకి ప్రవేశించిన వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని, జంతువులకు ఎలాంటి హాని తలపెట్టకూడదని సూచించారు. అటవీ జంతువుల వల్ల నష్టం జరిగితే సంబంధిత అటవీ శాఖ కార్యాలయాన్ని సంప్రదించి నష్టపరిహారం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి చంటి, ఇతర అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 24 వరకే రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ : ఎంపీడీవో వెంకట్రాములు

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఈనెల 24 వరకే రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీ అని ఎంపీడీవో వెంకట్రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులు ఈనెల 24 తేదీ సాయంత్రం 5 గంటల లోపు మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సీనియర్ సహాయకులకు అందజేయాలని ఎంపీడీవో సూచించారు, తదుపరి వచ్చే దరఖాస్తులు తిరస్కరించడం జరుగుతుందని ఎంపీడీవో వెల్లడించారు.

## భూవివాదాలకు ఇక తావుండదు : మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి చట్టం 2025 పైన రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్‌తో కలిసి పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన 'భూ భారతి'ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే డాక్టర్ వాకిట శ్రీహరి రెవెన్యూ యంత్రాంగాన్ని కోరారు.తెలంగాణలో వివాద రహిత భూ విధానాలు ఉండాలన్నదే ప్రభుత్వ ప్రయత్నమని స్పష్టం చేశారు. ఆధార్ తరహాలో భవిష్యత్‌లో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో భూధార్ తీసుకొస్తామని పేర్కొన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి శుభసందర్భంగా ప్రభుత్వం నూతనంగా తెచ్చిన భూ భారతి చట్టం, భూ భారతి పోర్టల్‌ను ముఖ్యమంత్రి శిల్ప కళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ ప్రజలకు అంకితం చేశారు అని అన్నారు.పైలట్ ప్రాజెక్టుగా తొలి విడత భూ భారతిని మక్తల్ మండలాల్లో చేపడుతునము. ప్రజా పోరాటాల నుంచి పుట్టుకొచ్చిన రెవెన్యూ చట్టాలు, ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం.ఈ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉంది అని అన్నారు. రెవెన్యూ అధికారులను ప్రజలకు చేరువలో ఉంచాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. అని అందుకోసమే 10954 గ్రామ పాలన అధికారులను నియమించబోతున్నాం. రెవెన్యూ శాఖపైన కొందరు సృష్టించిన అపోహలను తొలగించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది అని అన్నారు. ఆర్ ఓ ఆర్ భూమి హక్కుల పరిరక్షణ, రిజిస్ట్రేషన్ ముటిషన్ జరుగుతాయని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యూటిషన్ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్ తహసీల్దార్ సతీష్ కుమార్ , ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,యువ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న రకం వడ్లకు 500 బోనస్, లాక్ బుక్కు తో రైతులకు మేలు : ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రజల సంక్షేమం రైతు అభివృద్ధి మా ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సన్న రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ అందజేస్తుందని రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు జరగకుండా కొనుగోలు కేంద్రాల్లో లాక్ బుక్కులను ఏర్పాటు చేసి రైతులు నష్టపోకుండా ఉంటుందని తెలిపారు లాక్ బుక్కులను మండల స్థాయి అధికారులు పరిశీలించాలని ఆదేశించారు లాక్ బుక్ ఏర్పాటు చేయడం వల్ల తేమ శాతం ద్వారా రైతులు నష్టపోకుండా లోడింగ్ చేయాలని తెలిపారు ధాన్యం తడిసిపోకుండా తార్పిన్లను ఏర్పాటు చేసుకోవాలని ఇందుకు అధికారులు సహకరించాలని తెలిపారు దొడ్డు రకం గ్రేడ్ వన్ రకానికి 2320 గ్రేడ్ 2 300 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు జిల్లాలో మొత్తం 414 కేంద్రాలు ఏర్పాటుకు గాను నేటికీ 318 కేంద్రాల ప్రారంభించినట్లు ఎమ్మెల్యే వివరించారు కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం సేద తీరేందుకు నీడ సౌకర్యం గన్ని బ్యాగుల సౌకర్యం ఉండేలా చూడాలని తేమ నిర్ధారణ విషయంలో అన్నదాతలకు ఇబ్బందులు గురి చేయకూడదని తెలిపారుసబ్సిడీ పైన ప్రభుత్వం అందించిన స్ప్రింకర్లను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తిలక్ రెడ్డి సింగిల్ విండో అధ్యక్షుడు రఘు యాదవ్ ఏఈఓ నాగరాజు నాయకులు సత్య శిలా రెడ్డి టౌన్ అధ్యక్షుడు శివన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ కొంకి రమేష్ వెంకటయ్య తదితరులు ఉన్నారు

## ప్రమాదాలకు రహదారి రోడ్లే కారణమా...?

- పార్చర్ల స్టేజ్ నుంచి ధరూర్ పెట్రోల్ బంక్ వరకు నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు
- గుంతలు పడిన రోడ్లకు సకాలంలో మరమ్మతులు చేయని అధికారులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** ధరూర్ మండల కేంద్రంలో ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడే కంటితరుపుగా మరమ్మతులు చేస్తున్న వైనం గతంలో ధరూర్ టు పార్చర్ల ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు బొప్పలు కుటుంబం, గట్టుకు చెందిన ఇంటర్ విద్యార్థి యాక్సిడెంట్ లో ప్రాణాలు కోల్పోయారు. ఇలా తరుచూ అనేక రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటునే ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలకు అనేక కారణాలున్నాయి. రోడ్డు పై కంటికి కనపడిని గుంతలు, రోడ్లు సాఫ్ గా ఉన్న వద్ద వాహనాల అతివేగం వల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ రోడ్డు లో ప్రయాణం భయానకం అనే వరకు వచ్చింది. గడిచిన నాలుగేండ్లలో పార్చర్ల స్టేజ్ నుంచి ధరూర్ వరకు ఉన్న రోడ్డు లో నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ రోడ్డు దెయ్యాల వాగును తలపిస్తుందని వాహనదారులు వాపోతున్నారు. ప్రమాదాలకు పులిస్టాప్ పడి ప్రయాణాలు సాఫీగా కొనసాగాలాని వాహనదారులు ప్రార్థిస్తున్నారు.

## రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### - సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో వరి ధాన్యం పండించిన రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలో ఉన్న గార్లపాడు లో సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో రైతులు తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సింగిల్ విండో చైర్మన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో, సీఈఓ శ్రీరామ్, సింగల్ విండో డైరెక్టర్ శ్రీపాదరావు, మాజీ సర్పంచ్ శ్రీహరి గౌడ్, మానిటరింగ్ అధికారి నారాయణరెడ్డి సివిల్ సప్లై అధికారి విష్ణు ప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757